# ‘పురాణాపూల్.. హైదరాబాద్.. చార్మినార్’

**నవంబర్ 5 తరువాయి**

**122. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, ఫిబ్రవరి 3న జీవో 36 ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం అని హైకోర్టు జీవో 36ను కొట్టివేసింది
2. డివిజన్ బెంచ్ 1969, ఫిబ్రవరి 20న ముల్కీ రూల్స్ చెల్లుతాయని తీర్పునిచ్చింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 1969, ఫిబ్రవరి 3న జీవో 36 ప్రాథమిక హక్కులకు వ్యతిరేకం అని హైకోర్టు జీవో 36ను కొట్టేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు డివిజినల్ బెంచ్‌కు అప్పీల్ చేసింది. ఈ డివిజన్ 1969, ఫిబ్రవరి 20న ముల్కీ రూల్స్ చెల్లుతాయని తీర్పునిచ్చింది.


**123. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. బతుకమ్మ చీరలు, బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం కానుకగా చీరలు అందించారు
2. ఏటా నవరాత్రుల సందర్భంగా ప్రజాప్రతినిధులు వారి ప్రాంతాల్లో అర్హులైనవారికి చీరల పంపిణీని ప్రారంభిస్తారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –**
- బతుకమ్మ చీరలు, బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ పంపిణీ చేస్తారు.
- బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ఆడబిడ్డలను గౌరవించుకునే సంప్రదాయం తెలంగాణలో తరతరాలుగా వస్తున్నది.
- మొదట్లో 30 డిజైన్ల చీరలతో ప్రారంభమైన బతుకమ్మ చీరల పంపిణీ 225 డిజైన్లకు చేరుకుంది.

**బతుకమ్మ చీరల పంపిణీ వివరాలు :**
- ఏటా నవరాత్రుల సందర్భంగా ప్రజాప్రతినిధులు వారి ప్రాంతాల్లో అర్హులైనవారికి చీరల పంపిణీ ప్రారంభిస్తారు.
- 2017 : 1,04,57,610 మందికి రేషన్ షాపుల ద్వారా సెప్టెంబర్ 18,19,20లో ఈ చీరలు పంపిణీ చేశారు.
- 2018 : రూ. 280 కోట్ల వ్యయంతో 80 రంగుల్లో 95 లక్షల జరీ అంచు పాలిస్టర్ చీరలను పంపిణీ చేశారు
- 2019 : కోటి బతుకమ్మ చీరల కోసం ప్రభుత్వం 313 కోట్ల రూపాలయలు ఖర్చు చేసి, 16వేల మంది నేత కార్మికులతో, 26 వేల మగ్గాలపై ఈ చీరలను తయారుచేయించింది. 10 రకాల డిజైన్లతో, రంగులతో, 10 లక్షల చీరలను 9 మీటర్ల పొడవు, మిగతా 90 లక్షల చీరలు 6 మీటర్ల పొడవుతో తయారు చేశారు.
- 2020 : 287 డిజైన్లతో చీరల తయారీకి రూ. 317 కోట్లను ఖర్చు చేశారు.
- 2021 : కోటి బతుకమ్మ చీరల తయారీకి 318 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. దాదాపు 17 డిజైన్లతో కలిపి మొత్తం 289 రంగులతో, డాబీ అంచుతో సరికొత్తగా రూపొందించారు.




**124. ఏడుపాయల జాతర గురించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
1. ఈ ఏడుపాయల్లో మూడుపాయలు దుర్గాభవాని ఆలయం ముందువైపు నుంచి, మిగిలిన నాలుగుపాయలు దుర్గాభవాని ఆలయం వెనుక వైపు నుంచి ప్రవహిస్తాయి
2. ఏడుపాయల పేర్లు ఏడుగురు రుషుల పేర్లు
1) అత్రి 2) జమదగ్ని
3) విశ్వామిత్ర 4) కశ్యప
5) వశిష్ఠ 6) భరద్వాజ
7) గౌతమి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవి సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –**
- ఏడుపాయల జాతర మెదక్ జిల్లా పాపన్న పేట మండలం నాగసానిపల్లిలో జరుగుతుంది.
- ఈ ప్రాంతం వద్ద మంజీరానది ఏడుపాయలుగా చీలిపోతుంది. ఇక్కడే దుర్గాభవానీ ఆలయం ఉంది. ఈ ఏడుపాయల్లో మూడు పాయల దుర్గాభవానీ ఆలయం ముందువైపు నుంచి మిగిలిన నాలుగుపాయలు దుర్గాభవానీ ఆలయం వెనుక వైపు నుంచి ప్రవహిస్తాయి. హిందూ పురాణాల ప్రకారం మంజీరానది ఏడుపాయలు పేర్లు ఏడు రుషుల పేర్లు పెట్టారు. అవి...
1) అత్రి 2) జమదగ్ని
3) విశ్వామిత్ర 4) కశ్యప
5) వశిష్ఠ 6) భరద్వాజ
7) గౌతమి

**125. ముల్కీ నిబంధనల ప్రకారం రాజ్యాంగంలోని కింది ఏ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగ రక్షణలు ఇచ్చారు?**
ఎ) ఆర్టికల్ 35 (డి) బి) ఆర్టికల్ 35 (బి)
సి) ఆర్టికల్ 16 (3) డి) ఆర్టికల్ 32 (సి)

**జవాబు : బి**

**వివరణ :**
- 1950, జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు, హైదరాబాద్ రాష్ట్రంలో ముల్కీ నిబంధనలు ఇప్పటికీ అమల్లో ఉన్నందున ఈ నిబంధనలకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 35 (బి) ప్రకారం రాజ్యాంగ రక్షణలు ఇవ్వబడ్డాయి
- **ఆర్టికల్ 35 (బి) ప్రకారం :** ఆర్టికల్ 16 (3) ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగాలపై వారి నివాసం ఆధారంగా రిజర్వేషన్ అమలు వంటివి ఆంక్షలు విధించే చట్టాలకు సంబంధించినది, ఈ చట్టాలు రాజ్యాంగానికి ముందు అమల్లో ఉంటాయి.
- అయితే ఆర్టికల్ 372 ప్రస్తుత చట్టానికి సవరణలు, మార్పులు, పార్లమెంట్ ద్వారా కొత్త చట్టాలను రూపొందించడానికి అందిస్తుంది.

**126. ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ఇస్లామిక్ క్యాలెండర్ 8వ నెలలో రంజాన్ పండుగను జరుపుకొంటారు
2. తెల్లవారుజామున ‘ఇఫ్తార్’ కంటే ముందే భోజనం చేస్తారు
3. మళ్లీ సాయంత్రం ‘సహర్’ తరువాతనే ఉపవాస దీక్ష ముగిస్తారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 3 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : డి**

**వివరణ :**
- ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) : తెలంగాణలో ముస్లింలు జరుపుకొనే ముఖ్య పండుగ రంజాన్, ఇస్లామిక్ క్యాలెండర్ 9వ నెలలో రంజాన్ పండుగను జరుపుకొంటారు.
- ఈ మాసం మొత్తం ముస్లింలు చాలామంది ఉపవాసం ఉంటారు. వీరి ఉపవాసం చాలా కఠినంగా ఉంటుంది.
- తెల్లవారుజామున ‘సహర్’ కంటే ముందే భోజనం చేస్తారు. సాయంత్రం ‘ఇఫ్తార్’ తరువాతనే ఉపవాసం దీక్ష ముగిస్తారు.
- ఈ మధ్య సమయంలో కనీసం లాలాజలం కూడా మింగరు.
- తినడానికి తిండిలేని ప్రతి పేదవాడి ఆకలి దప్పులు తెలుసుకోవడం కోసం ఈ ఉపవాస దీక్షలో పరమార్థంగా కనిపిస్తుంది.
- రంజాన్ నెల మొత్తం రోజుకు ఐదుసార్లు ప్రార్థనలు చేస్తూ పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో గడుపుతారు.
- ఈ మాసంలో నెలవంక కనిపించిన మరుసటి రోజు రంజాన్-కీ-ఈద్‌ను జరుపుకొంటారు.
- ఈ సందర్భంగా ప్రతి ముస్లిం వారి స్థోమత మేరకు దానధర్మాలు చేస్తారు. దీన్నే ఫిత్రా అంటారు. అయితే ఈ ఫిత్రాలో వారి సంపాదనలో 2.5 శాతం దానం చేయాలి.
- విలాస జీవితం అనుభవించే కులీ కుతుబ్‌షా కూడా ఈ నెల రోజులు ఉపవాసం ఉండేవారు. మద్యం, నాట్యం, గానాభజానాలకు దూరంగా ఉండేవాడు.

**నోట్ :** ముస్లింలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పండుగ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంజాన్‌ను రాష్ట్ర పండుగగా ప్రకటించి నిధులు విడుదల చేసింది.
- ప్రతి రంజాన్ సందర్భంగా రాష్ట్రంలో దర్గాలు, మసీదులను అందంగా ముస్తాబు చేయడంతో పాటు పేద ముస్లిం కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

**127. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
**నిశ్చితం (ఎ) :** హైదరాబాద్ నగర నిర్మాత మహ్మద్ కులీ కుతుబ్ షా చార్మినార్‌ను 1591 లో ఇండో ఇస్లామిక్, పర్షియన్ వాస్తుశైలిలో నిర్మించారు
**కారణం (ఆర్) :** నాటి సమాజంలో ప్రబలిన ప్లేగు వ్యాధి నిర్మూలనకు గుర్తుగా ఈ కట్టడాన్ని కులీ కుతుబ్ షా పాలకులు నిర్మించారని చరిత్రకారులు అభిప్రాయపడతారు
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, (ఆర్) సత్యం

**జవాబు : ఎ**

**వివరణ :**
- **చార్మినార్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పేరు చెప్పగానే చార్మినార్ కట్టడం ప్రతి ఒక్కరికీ గుర్తు వస్తుంది.
- హైదరాబాద్ నగర నిర్మాత మహ్మద్ కులీ కుతుబ్‌షా చార్మినార్‌ను 1591లో ఇండో - ఇస్లామిక్, పర్షియన్ వాస్తు శైలిలో నిర్మించారు.
- నాటి సమాజంలో ప్రబలిన ప్లేగు వ్యాధి నిర్మూలనకు గుర్తుగా ఈ కట్టడాన్ని కులీ కుతుబ్‌షా పాలకులు నిర్మించారని చరిత్రకారులు అభిప్రాయపడతారు.
- 180 అడుగుల ఎత్తుగల చార్మినార్ మూడు అంతస్తుల నిర్మాణం. దీని వాస్తు శిల్పి ‘మీర్ మోమిన్ అస్త్రాబాది’ కుతుబ్ షాహీ రాజపాలకులు విజయవైభవానికి ప్రధాన సింహద్వారంగా ఉన్న చార్మినార్ కట్టడంలో ఎక్కడా రాతిని ఉపయోగించకుండా కేవలం మట్టిని (సున్నం) మాత్రమే ఉపయోగించారు. చతురస్రాకారంగా ఉన్న చార్మినార్ మొదటి అంతస్తులో నాలుగు దిక్కుల్లోను అతి పెద గోడ గడియారాలను 1889లో ఏర్పాటు చేశారు. చార్మినార్ కట్టడంలోని పై భాగానికి చేరేందుకు సర్పాకారంలో సుమారు 140 వరకు మెట్లు ఉన్నాయి.
- నాలుగు శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ కట్టడానికి 100 గజాల దూరంలో మక్కామసీదు, చుట్టూ నలువైపులా నాలుగు కమాన్లు ఉన్నాయి.
- పాతబస్తీలో ఉన్న ఈ చార్మినార్ కట్టడాన్ని ఫ్రెంచ్ యాత్రికుడు థెవెనాట్ 1666లో సందర్శించి ఈ నిర్మాణాన్ని చూడటానికి రెండు కళ్లు చాలవని అభివర్ణించాడు.
- పలురకాల లక్క గాజులు అమ్మే లాడ్‌బజార్ చార్మినార్ సమీపంలో ఉంది.

**128. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
**నిశ్చితం (ఎ) :** గోల్కొండ కోట – కార్వాన్ ప్రాంతీయులు మూసీనది దాటి వేరే ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంగా పురానాపూల్ బ్రిడ్జి నిర్మాణాన్ని కుతుబ్‌షాహీ పాలకుడు ఇబ్రహీం కుతుబ్ షా చేపట్టాడు
**కారణం (ఆర్) :** హైదరాబాద్ నగరం ఏర్పడక పూర్వమే 1578లో మూసీ నదిపై పురానాపూల్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, (ఆర్) సత్యం

**జవాబు : బి**

**వివరణ :**
- **పురానాపూల్ :** హైదరాబాద్ నగరం ఏర్పడక ముందే 1578లో మూసీ నదిపై నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.
- గోల్కొండ కోట – కార్వాన్ ప్రాంతీయులు మూసీనది దాటి వేరే ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని కుతుబ్‌షాహీ పాలకుడు ఇబ్రహీం కుతుబ్‌షాహీ చేపట్టాడు.
- 400 సం.ల చరిత్ర కలిగిన ఈ బ్రిడ్జి 608 అడుగుల పొడవు, 36 అడుగుల వెడల్పుతో గల నిర్మాణం ఇప్పటికీ చెక్కు చెదరక మూసీనదిపై మంచి రవాణా సౌకర్యంగా ఉంది.
- దీంతో కుతుబ్‌షాహీలు నిర్మించిన ఈ బ్రిడ్జిని పురానాపూల్‌గా పిలవడం ప్రారంభించారు.
- పురానాపూల్ అంటే పాతబ్రిడ్జి అని అర్థం. 1820లో సికిందర్‌జా కాలంలో, 1908లో రెండు సందర్భాల్లో మూసీకి వరదలొచ్చినప్పుడు ఈ బ్రిడ్జికి మరమ్మతులు చేయించారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



**విద్య, ఉద్యోగ సమాచారం**

### ఎన్ఐటీటీటీఆర్‌లో...

**చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: సీఎస్, సివిల్, మెకానికల్, మ్యాథ్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 26
- వెబ్‌సైట్: https://www.nitttrc.ac.in

### ఐఐటీలో...

**కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 16
- పోస్టులు: సీనియర్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్, రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫీసర్
- విభాగాలు: నానో సైన్సెస్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటీరియల్ సైన్స్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 8
- వెబ్‌సైట్: https://www.iitk.ac.in

### హాల్‌లో...

**బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 24
- పోస్టులు: సీఎంఎం ఇంజినీర్, మిడిల్ స్పెషలిస్ట్, జూనియర్ స్పెషలిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 29
- వెబ్‌సైట్: www.hal-india.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పెద్ద మనుషుల ఒప్పంద లక్ష్యం ఏమిటి?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**




**నవంబర్ 8 తరువాయి..**

**427. సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1968, ఏప్రిల్ 30న నాన్ ముల్కీలను తొలగించి ఆ స్థానంలో ముల్కీలను భర్తీ చేయాలని మెమో జారీ చేసింది
**కారణం (ఆర్) :** ముల్కీ నిబంధనల ఉల్లంఘనలపై అప్పటి టీఎన్‌జీవో అధ్యక్షుడు కె.ఆర్.ఆమోస్ 1965 నుంచి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు
- 1968లో ఆమోస్, టీఎన్‌జీవోలు కలిసిత తెలంగాణ రక్షణ ఉద్యమాన్ని ప్రారంభించారు

1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనదే

**428. హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది ఎవరు?**
1. ఫజల్ అలీ కమిషన్
2. డా.బి.ఆర్.అంబేద్కర్
3. జవహర్‌లాల్ నెహ్రూ
4. వల్లభాయ్ పటేల్

**429. కింది వాటిలో సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1969, ఫిబ్రవరి 3న జస్టిస్ చిన్నపరెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల కేసులో కూడా ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పు ఇచ్చారు
2. నాన్ ముల్కీలను తొలగించేందుకు జారీ అయిన జీవో నెంబర్ 36పై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 1969, ఫిబ్రవరి 17న ఈ జీవోపై సుప్రీంకోర్టు స్టే విధించింది
3. కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉండగానే ఫిబ్రవరి 20న జస్టిస్ పింగళి జగన్మోహనరెడ్డి, జస్టిస్ ఆవుల సాంబశివరావులతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ జస్టిస్ చిన్నపరెడ్డి ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ముల్కీ నిబంధనలు సక్రమమే అని తీర్పు ఇచ్చింది. అప్పటికే సుప్రీంకోర్టు స్టే ఉండటంతో జీవో 36ను అమలు చేయలేదు

1. 1 2. 2 3. 3 4. 1, 2, 3

**430. పెద్ద మనుషుల ఒప్పందంలో ఎన్ని అంశాలపై ఒప్పందం కుదిరింది?**
1. 9 2. 12 3. 14 4. 10

**431. తెలంగాణ ప్రాంతపు సర్వతోముఖాభివృద్ధికి ‘తెలంగాణ ప్రాంతీయ మండలి’ ఏర్పాటు చేయాలని పెద్ద మనుషుల ఒప్పందంలోని ఎన్నో నిబంధన సూచిస్తుంది?**
1. 1 2. 5 3. 7 4. 9

**432. ఆమోస్ నేతృత్వంలో తెలంగాణ ఎన్‌జీవోల సంఘం ఏ సంవత్సరంలో ఏర్పడింది?**
1. 1967 2. 1965
3. 1968 4. 1969

**433. తెలంగాణ ప్రాంతీయ కమిటీకి సంబంధించి కింది వాటిని జత చేయండి.**

| | |
|---|---|
| 1. మొదటి అధ్యక్షుడు | ఎ. కోదాటి రాజమల్లు |
| 2. రెండో అధ్యక్షుడు | బి. జె.చొక్కారావు |
| 3. మూడో అధ్యక్షుడు | సి. టి. హయగ్రీవాచారి |
| 4. నాలుగో అధ్యక్షుడు | డి. కె. అచ్యుతరెడ్డి |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**434. తెలంగాణ ప్రాంతీయ కమిటీకి సంబంధించి సరికాని(తప్పు) వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూములు అమ్మకాలకు తెలంగాణ ప్రాంతీయ కమిటీ ఆమోదం తప్పనిసరి
2. తెలంగాణ ప్రాంతంలోని విద్యా సంస్థల్లో ప్రవేశాలను నియంత్రిస్తుంది
3. తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలను పరిశీలించే హక్కు కమిటీకి లేదు

1. 1 2. 2
3. 3 4. 1, 2

**435. తెలంగాణ ప్రాంతీయ కమిటీకి సంబంధించి సరికాని(తప్పు)వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. తెలంగాణ ప్రాంతీయ కమిటీలో మొత్తం 20 మంది సభ్యులు ఉంటారు
2. సభ్యుల నియామకానికి గవర్నర్ ఆమోదం తప్పనిసరి
3. ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి ఎవరు తెలంగాణకు చెందినవారైతే వారు కమిటీకి అధ్యక్షులుగా ఉంటారు

1. 1 2. 2 3. 3 4. 1, 3

**436. విశాలాంధ్ర ఏర్పాటుకు ఏ రకమైన అంగీకారం అవసరమని ఫజల్ అలీ కమిషన్ చెప్పింది?**
1. ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల అంగీకారం
2. మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీ అంగీకారం
3. పై రెండు రాష్ట్రాల్లోని సగం మంది సభ్యులు
4. హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న తెలంగాణ శాసన సభ్యులు మూడింట రెండో వంతు మంది అంగీకారం

**437. పెద్ద మనుషుల ఒప్పందానికి సంబంధించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలును సమీక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ‘తెలంగాణ ప్రాంతీయ మండలి’ని ఏర్పాటు చేసింది
2. ఈ ఒప్పందంలో రాష్ట్రం పేరు, హైకోర్టు బెంచి ఏర్పాటు అంశాలపై ఏకాభిప్రాయం కుదరలేదు
3. తెలంగాణ ప్రాంతపు మిగులు ఆదాయాలు తెలంగాణ అభివృద్ధి కోసం రిజర్వు చేసి ఉంచాలన్న అంశం ఈ ఒప్పందంలో ఉంది

1. 1 2. 2
3. 1, 2 4. 1, 2, 3

**438. పెద్ద మనుషుల ఒప్పంద లక్ష్యం ఏమిటి?**
1. కుల ద్వేషాల నిర్మూలన
2. మత ద్వేషాల నిర్మూలన
3. తెలంగాణ రక్షణలు
4. ఆంధ్ర ప్రాంత రక్షణలు

**439. ఆంధ్ర, తెలంగాణ విలీన సమయంలో ‘అమాయకపు పిల్లను తుంటరి పిలగానితో వివాహం చేస్తున్నాం’ అని వ్యాఖ్యానించిన వారు ఎవరు?**
1. బూర్గుల రామకృష్ణారావు
2. జవహర్‌లాల్ నెహ్రూ
3. సర్దార్ వల్లభాయ్ పటేల్
4. దాశరథి రంగాచార్య

**440. పెద్దమనుషుల ఒప్పందం ఎప్పుడు జరిగింది?**
1. 1956, ఫిబ్రవరి
2. 1949, ఫిబ్రవరి
3. 1966, ఫిబ్రవరి
4. 1950, ఫిబ్రవరి

**441. ముల్కీ నిబంధనలకు సంబంధించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. పెద్ద మనుషుల ఒప్పందాన్ని 1956, ఆగస్టులో ‘నోట్ ఆన్ సేఫ్ గార్డ్స్’ పేరిట పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇందులో ముల్కీ నిబంధనలను యథాతథంగా కొనసాగిస్తామన్న హామీ ఉంది
2. నిజాం పాలనలో, తర్వాత మిలటరీ, ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కూడా ముల్కీ నిబంధనలను ఉల్లంఘిస్తూ వచ్చారు. రకరకాల కారణాలు చూపి అన్ని స్థాయిల్లో స్థానికేతరులకే ఉద్యోగాలు ఇచ్చారు
3. ముల్కీ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారనేది 1969 తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణం

1. 1 2. 2
3. 3 4. 1, 2, 3

**442. 1969లో జారీ చేసిన జీవో 36 ప్రకారం అప్పటికి తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతేతరుల సంఖ్య ఎంత?**
1. 52 వేలు 2. 22 వేలు
3. 32 వేలు 4. 42 వేలు

**443. కింద ఇచ్చిన రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ):** 1961లో ప్రారంభమైన తెలంగాణ రక్షణ ఉద్యమం, 1969 కల్లా ‘తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన’ ఉద్యమంగా మార్పు చెందింది
**కారణం(ఆర్):** సుప్రీంకోర్టు తీర్పు, వాంఛూ కమిటీ నివేదిక ఆధారంగా సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రక్షణలు అమలు జరగవని తెలంగాణ ఉద్యోగులు, విద్యార్థులు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమం నడిపారు

1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
1. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
2. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**444. పెద్ద మనుషులు ఒప్పదం మీద సంతకం చేసిన అనంతరం ‘నా మరణ శాసనం మీద నేనే సంతకం చేశాను’ అని వ్యాఖ్యానించింది ఎవరు?**
1. మర్రి చెన్నారెడ్డి
2. జె.వి. నరసింగరావు
3. బూర్గుల రామకృష్ణారావు
4. కె.వి. రంగారెడ్డి

**445. తెలంగాణ ప్రాంతీయ సమితిని స్థాపించినవారు?**
1. కొలిశెట్టి రామదాసు
2. ముత్యం వెంకన్న
3. మహదేవ్ సింగ్
4. వి.పి.గిరి

**446. కింది వ్యాఖ్యల్లో సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1969, ఫిబ్రవరి 3న హైకోర్టు సింగిల్ జడ్జి ముల్కీ నిబంధనలు చెల్లవని జీవో నంబరు 36ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు
2. 1969, ఫిబ్రవరి 20న హైకోర్టు డివిజన్ బెంచ్ ముల్కీ నిబంధనలు సక్రమమేనని తీర్పు ఇస్తూ నాన్‌ముల్కీలను ఆంధ్ర ప్రాంతానికి పంపరాదని, వారిని ఉన్న చోటనే సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి నియమించాలని మరో తీర్పు ఇచ్చింది
3. ముల్కీ నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇస్తూ 1969, మార్చి 28న జీవో నంబరు 36ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది

1. 1 2. 1, 2
3. 2 4. 1, 2, 3

**447. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969 లో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న ఆంధ్ర ప్రాంత మాజీ శాసన సభ్యుడు ఎవరు?**
1. కాటం లక్ష్మీనారాయణ
2. కొర్రపాటి పట్టాభిరామయ్య
3. వై. రామ్మూర్తి నాయుడు
4. ఎవరూ కాదు

**448. సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1.1972, ఫిబ్రవరి 14న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఐదుగురు జడ్జీల ధర్మాసనంలో మెజారిటీ జడ్జీలు ముల్కీ నిబంధనలు చెల్లవని తీర్పునిచ్చారు. దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకుంది
2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సిక్రీ ఆధ్వర్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ అప్పీలును విచారించి 1972, అక్టోబర్ 3న ముల్కీ నిబంధనలు సక్రమమేనని తీర్పు ఇచ్చింది
3. సుప్రీంకోర్టు తీర్పు పర్యావసానంగా జై ఆంధ్ర ఉద్యమం ప్రాంభమయ్యింది

1. 1 2. 2
3. 3 4. 1, 2, 3

**449. తెలంగాణ ఉద్యమం తొలిదశ నాటి సంస్థలు, స్థాపకులను జత చేయండి.**

| | |
|---|---|
| 1. విద్యార్థుల కార్యాచరణ కమిటీ | ఎ. కుందుర్తి ఆంజనేయులు |
| 2. ఫ్రీవర్స్ ఫ్రంట్ | బి. బుచ్చయ్య |
| 3. తెలంగాణ ప్రాంతీయ సమితి | సి. కాటం లక్ష్మీనారాయణ |
| 4. తెలంగాణ పరిరక్షణల కమిటీ | డి. కొలిశెట్టి రామదాసు |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి 4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 427. 1 | 428. 2 | 429. 4 | 430. 3 |
| 431. 4 | 432. 1 | 433. 2 | 434. 3 |
| 435. 2 | 436. 4 | 437. 4 | 438. 3 |
| 439. 2 | 440. 1 | 441. 4 | 442. 2 |
| 443. 1 | 444. 3 | 445. 1 | 446. 4 |
| 447. 2 | 448. 4 | 449. 4 | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్